సచిత్ర - సాహిత్య ('e')పత్రిక

గౌరవ సలహాదారులు :
ఎస్. వీరయ్య
డా॥ నలిమెల భాస్కర్
డా॥ కె. యాకూబ్
డా॥ రఘు
కె. ఆనందాచారి

నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్

# కిటికి

www.navatelanganabooks.com

Available @ amazon & Flipkart

సంపాదక వర్గం :
జి. విజయరావు (ప్రధాన సంపాదకులు, నవతెలంగాణ పబ్లిషింగ్‌హౌస్)
కె. చంద్రమోహన్ (ఎడిటర్, కిటికి)
తంగిరాల చక్రవర్తి (వర్కింగ్ ఎడిటర్, కిటికి)
కె. సంగీత (వెబ్ ఎడిషన్ ఇన్‌ఛార్జి, కిటికి)

నవంబర్ - డిసెంబర్ -2020

బులిటెన్-నెం. 2

సంపాదకీయం

## ఇప్పుడీ బులిటెన్ ఎందుకు ?

నేడు 5జి యుగంలో ఉన్నాం - ఎన్నో శాస్త్ర సాంకేతిక అంశాలు నిరంతరం మారే ప్రపంచ పరిస్థితులు... కొత్త ఆవిష్కరణలు మనం చూస్తున్నాం.

ఎంత ఎలక్ట్రానిక్ టెక్నాలజీ వున్నా! గూగుల్ సెర్చ్‌లో ఎంత సమాచారం లభ్యమైనా ప్రపంచవ్యాప్తంగా "పుస్తకం" ఎంతో ప్రాధాన్యతను సంతరించుకొంది. దాని విలువ తగ్గలేదనటానికి నిదర్శనమే కోట్లలో జరిగే పుస్తక వ్యాపారం! లక్షల్లో ప్రచురణ అయ్యే పుస్తకాలు!!

ప్రముఖ ప్రచురణ సంస్థలు - అకాడమీలు - ప్రభుత్వాలు - సమాచార శాఖ వారు.. వ్యక్తులు శక్తులు - సంస్థలు రచయితలు ప్రచురించుకొనే పుస్తకాలు ఒక్క నెలలోనే వేలల్లో ఉన్నాయి. ఏ నెలలో .. ఏ పబ్లిషర్ లేదా ఏ రచయిత .. ఏ అంశంపై పుస్తకాన్ని (వెబ్ ఎడిషన్‌తో సహా) విడుదల చేస్తున్నారో పాఠకులకు తెలియజేసే సదుద్దేశ్యంతో ఈ "కిటికి" ద్వితీయ బులిటెన్ తెచ్చాం. 'అద్వితీయం' అంటూ ఆశీస్సులందించారు సాహితీ పెద్దలు... ఓ మంచి పుస్తకాన్ని పరిచయం చేయడం. ప్రతి ఇంటి గడపకూ పుస్తకం చేరవేయడం!! లక్ష్యంగా ఈ ప్రయత్నం చేస్తున్నాం. విద్య, వైద్య, చరిత్ర, కాంపిటేటివ్ గ్రంథాలు, రాజకీయ, పురాణ, క్విజ్, సాహిత్య, సైన్స్, సోషల్, సామాజికం, బాలసాహిత్యం, ఒకటేమిటి అన్ని ప్రక్రియల పుస్తకాలు పాఠకులకు చక్కటి డిస్కౌంట్‌తో అందించే "పుస్తక మిత్ర" పథకాన్ని తీసుకొచ్చింది నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్. ఎందరో సభ్యులైనారు.

ప్రపంచ ప్రఖ్యాతి చెందిన పెంగ్విన్, ఆక్స్‌ఫర్డ్, జైకో, లెఫ్ట్‌వర్డ్, చింతా పబ్లికేషన్స్, ఓరియంట్ బ్లాక్ స్వాన్, ఐబిడి, ఐబిహెచ్, ఐపిడి ఆల్టర్నేటివ్స్, ఆకార్ బుక్స్ - ఎమెస్కో - నవసాహితి, నవచేతన, విశాలాంధ్ర, ప్రజాశక్తి - ప్రగతి, ప్రతిభ, మలుపు, పికాక్ క్లాసిక్స్ - అడుగుజాడలు - మధులత - జయం - జయంతి దాదాపు 50కి పైగా జాతీయ స్థాయి ప్రచురణలు, తమిళ, తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మలయాళ భాషా పుస్తకాలు ఒకే చోట - ఒకే రూఫ్ క్రింద నవతెలంగాణలో మీరు చూసుకొని ఖరీదు చేసుకొనే సదవకాశాన్ని ఈ 'కిటికి' ద్వారా కలుగజేస్తున్నాం. మీ ఇంటి గడపకు పుస్తకాన్ని ఫ్లిప్‌కార్డ్, అమెజాన్ సంస్థల ద్వారా చేర్చగలం. మా వెబ్‌లో మరిన్ని వివరాలు తెలుసుకోగలరు. ఒకసారి క్లిక్ చేయడం ప్లీజ్!!

*- ఎడిటర్*

## లేఖలు

*డియర్ సర్,*

నమస్కారం.. "శ్రీ అలిశెట్టి ప్రభాకర్ కవితలు" పుస్తకం చదివాను. చాలా బాగుంది. చిన్న వయసులోనే ఎంతో కీర్తిగాంచి అమరుడయినాడు. బ్రతికి ఉంటే ఇంకా ఎన్నో మంచి కవితలు వ్రాసే వాడేమో. శ్రీ జయధీర్ తిరుమలరావు గారు ఎంతో శ్రమించి సంకలనం గావించారు. "కవి" అనారోగ్యం, బీదరికం లెక్క చేయక "జీవితం" కవితల కోసం, స్నేహితుల కోసం అంకితం చేసాడు.

జీవన పోరాటం, జరుగుబాటు కోసం పోరాటం చేసి అలసిపోయాడు. తెలంగాణ కవులలో శ్రీ ప్రభాకర్ ఆణిముత్యంలాంటి వాడు. జూనియర్ శ్రీశ్రీగా వెలిగిపోయాడు.

ఇట్లు

- వి.బి. భగవాన్‌దాస్ బి.ఎ

ఫోన్: 9652111020

*సార్*

కిటికి ప్రయత్నం బాగుంది - పిల్లల పుస్తకాలు గురించి రాయండి.

- కె. ప్రసన్న, హైదరాబాద్

# భారత కమ్యూనిస్టు ఉద్యమ శత వసంతాల అక్షర మందారాలు

## వందేళ్ళ భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర




రచన : **ట్రై కాంటినెంటల్**
పేజీలు : 32, వెల : ₹. 25/-
ప్రతులకు : **నవతెలంగాణ, ప్రజాశక్తి**
ఫోన్: 9490099378

వందేళ్ళ భారత కమ్యూనిస్టు ఉద్యమ సింహావలోకనమే ఈ చిరు పుస్తకం. 1921-33 సంగల మధ్య నేతలపై జరిపిన దారుణ క్రూర నిర్బంధాలు - కుట్ర కేసులు వర్గ, ప్రజా సంఘాల అభివృద్ధి - రెండవ ప్రపంచ యుద్ధం - వర్లీ ఆదివాసీల పోరాటం - తె.భా.గా. ఉద్యమం - తెలంగాణ సాయుధ పోరాటం - బెంగాల్-కేరళ-త్రిపుర రాష్ట్రాలలో వామపక్ష సంఘటనగా సి.పి.ఎం. నాయకత్వంలో ప్రభుత్వాలు, వాటి పని తీరు. 1991 నాటి నయా ఉదారవాద శకంలో పరిణామాలు, కేంద్ర పాలక పక్షం సాగించిన ప్రజా వ్యతిరేక విధానాలపై కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటాలు, ఫొటోలతో అందించిన ఈ చిరు పుస్తకం చాలా విలువైనది.

## భారత కమ్యూనిస్టు ఉద్యమ సంక్షిప్త చరిత్ర




రచన : **వి. శ్రీనివాసరావు**
**పేజీలు : 32, వెల : ₹. 25/-**
ప్రతులకు : **నవతెలంగాణ, ప్రజాశక్తి**
ఫోన్: 9490099378

కమ్యూనిస్టు పార్టీ యొక్క చరిత్రను ఎందుకు అధ్యయనం చేయాలో శ్రీనివాసరావు చక్కగా చెప్పారు. ప్రజాసంఘాల నిర్మాణం, ప్రజా ఉద్యమాలు-కోర్టుల్ని ప్రచార వేదికగా ఎలా ఆనాడు ఉపయోగించుకున్నారో తెలియజేశారు. దత్ - బ్రాడ్లేల సిద్ధాంత అవగాహనతో భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఎలా విస్తరించిందో చెప్పారు. ప్రపంచ యుద్ధ కాలంలో కాంగ్రెస్ పాత్ర, కమ్యూనిస్టు పార్టీ వైఖరి, బోస్‌పై పార్టీ వైఖరి, స్వాతంత్ర్యం పొందిన తర్వాత జరిగిన పరిణామాలు, భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రజా ఉద్యమాలు, విప్లవ పంథాలో విభేదాలు, సిపిఎం ఏర్పాటు, అతివాద - పెడవాద ధోరణి, సిపిఎం ప్రయాణం, ఉద్యమ విజయాలు, గుణపాఠాలు, నేటి ఆర్థిక మాంద్యం పరిస్థితులు చర్చించారు ఈ పుస్తకంలో.

## ప్రజలతో కలిసి స్వాతంత్ర్యం కోసం (1920-47)




రచన : **సిపిఎం కేంద్ర కమిటీ**
అనువాదం : **ఎస్. వెంకట్రావు**
**పేజీలు : 56, వెల : ₹. 45/-**
ప్రతులకు : **నవతెలంగాణ, ప్రజాశక్తి**
ఫోన్: 9490099378

1920 అక్టోబర్‌లో తాష్కెంట్‌లో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. 2020 నాటికి వందేళ్ళు. బృందాకరత్ చక్కటి ముందుమాట రాశారు. 1920లో ఎఐటియుసి ఆవిర్భవించింది. తొలి అధ్యక్షుడు లాలా లజపతిరాయ్. దానిపై 1917 రష్యా విప్లవ ప్రభావం వుంది. సంపూర్ణ స్వాతంత్ర్య నినాదం తొలుత ముందుకు తెచ్చింది కమ్యూనిస్టులే. వారిని ఆనాటి బ్రిటిష్ పాలకులు అణిచివేశారు. కాన్పూర్‌లో 1925 నాటి కమ్యూనిస్టు మహాసభ, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాటం, వర్కర్స్ అండ్ పేజెంట్ పార్టీ నిర్మాణం 1928-32 నాటి పోరాటాల వెల్లువలు, 1929 మీరట్ కుట్ర కేసు, 1934లో సిపిఐ పార్టీని నిషేధించిన బ్రిటిష్ పాలకుల క్రూరత్వం-ప్రజాసంఘాల ఏర్పాటు, అరసం ఏర్పాటు, సాంఘిక సంస్కరణలు, క్విట్ ఇండియా ఉద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఇతర పోరాటాలు గురించి ఈ పుస్తకంలో తెలియజేశారు.

## సామాజిక న్యాయం కమ్యూనిస్టు పార్టీ




రచన : **వి. శ్రీనివాసరావు, దడాల సుబ్బారావు**
**పేజీలు : 56, వెల : ₹. 45/-**
ప్రతులకు : **నవతెలంగాణ, ప్రజాశక్తి**
ఫోన్: 9490099378

ఈ పుస్తకంలో కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం, ప్రారంభ దినాలలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం ఎలా జరిగిందో విపులీకరించబడింది. భారతదేశం గురించి మార్క్స్ - లెనిన్‌ల విశ్లేషణలు, 1920ల్లోనే కుల పీడన గుర్తించిన కమ్యూనిస్టు పార్టీ, 1940కు ముందు సాగిన పలు ఉద్యమాలు, సిద్ధాంత చీలికలు, ఎదురుదెబ్బలు, వర్గ పోరాటాల నిర్దిష్ట రూపం, సామాజిక ఉద్యమాలు, కులమతాలకు అతీతంగా కమ్యూనిస్టు పార్టీ వర్గ పోరాటాల కృషి, వామపక్ష ప్రభుత్వాల పనితీరు చర్చించారు. తమిళనాడులో కీల్వమణి గ్రామంలో 1968 నాటి భూస్వాముల హత్యాకాండ (స్మారక స్థూపం ఈ గ్రంథ ముఖచిత్రం) పై రాసారు.

అంబేద్కర్ - కమ్యూనిస్టులు - గాంధీ - కమ్యూనిస్టు పార్టీ నేటి అస్థిత్వ వాదాలు - ప్రపంచీకరణ యుగంలో కులం - మతోన్మాదం లాంటి అంశాలపై శాస్త్రీయంగా రచయితల విశ్లేషణలు పాఠకులలో కమ్యూనిస్టు ఉద్యమంపై అవగాహన, గౌరవం పెంచుతాయి.

అలనాటి క్లాసిక్స్

# పెట్టుబడిదారీ వ్యవస్థ పతనాన్ని చాటే పుస్తకం




**మార్క్స్, ఎంగెల్స్**

**కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక కమ్యూనిజం సూత్రాలు**

తెలుగు : ఎ.గాంధి

పేజీలు : 96, వెల : ₹. 20/-

ప్రతులకు :నవతెలంగాణ, ప్రజాశక్తి, నవచేతన, విశాలాంధ్ర బుక్‌హౌస్‌లు

ఫోన్: 9490099378

**మా**నవజాతి అనేక దశలను దాటి సమాజ వ్యవస్థగా ఏర్పడిన తర్వాత సమాజ మార్పు కోసం అనేక సిద్ధాంతాలు వచ్చాయి. కానీ పరిణామక్రమంలో రాచరిక వ్యవస్థ, భూస్వామ్య వ్యవస్థ తర్వాత పెట్టుబడిదారీ వ్యవస్థ వేళ్ళూనుకుంది. ఇది మునుపటికంటే అభివృద్ధికరమైన దశ ఐనప్పటికీ, ప్రపంచ ప్రజల సమస్యలకు మాత్రం పెట్టుబడిదారీ వ్యవస్థను అనుసరించే ప్రభుత్వాలు పరిష్కారం చూపించలేకపోయాయని స్పష్టంగా తేలిపోయింది. ప్రజాస్వామ్యం ముసుగులో అరాచకాలు, అణచివేత, మానవహక్కుల నిరాకరణ, ప్రకృతి విధ్వంసం, ధనిక వర్గానికే కొమ్ముకాసే విధానాలు, అంతకుమించిన ప్రపంచీకరణ విలయతాండవం వల్ల అసంతృప్తి తారాస్థాయికి చేరి ప్రత్నామ్నాయం కొరవడి ప్రజలు విలవిల్లాడుతున్నారు.

ఒకనాడు పెట్టుబడిదారీ వ్యవస్థ కుట్రలను బద్దలు చేసినది అత్యున్నతమైన సోషలిస్టు, కమ్యూనిస్టు సిద్ధాంతమే. అదే కమ్యూనిస్టు ప్రణాళిక గొప్పతనం. మన దేశంతో సహా ప్రపంచ వ్యాప్తంగా నయా ఉదారవాదనికి వ్యతిరేకంగా జనం మేలుకొంటున్నారు. మత వివక్షకి వ్యతిరేకంగా మన దేశంతో సహా అన్ని దేశాల విద్యార్థులు,యువత ప్రతిఘటిస్తున్నారు. కార్మికులూ, నిరుద్యోగులతో పాటు నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని రైతులు సైతం రోడ్లపైకి వచ్చారు. ఈ చైతన్యం ఈ సిద్ధాంతం నుండే వచ్చింది. ఆ వ్యవస్థలో ఉండే సమానత్వ జీవన విధాన విశిష్టతలను ఈ నేపథ్యంలో ప్రజలకు విస్తారంగా తెలియజెప్పేందుకు ఈ పుస్తకం చాలా ఉపయుక్తంగా ఉంటుంది. ప్రపంచ కమ్యూనిస్ట్ ఉద్యమానికి పునాది ఈ పుస్తకం.

కారల్ మార్క్స్, ఏంగెల్స్ కమ్యూనిస్టు ప్రణాళిక సారాంశాన్ని ప్రతి మనిషికీ అర్థమయ్యేలా వివరించేందుకు మేధో ఉద్యమం ప్రారంభించింది. అందులో భాగంగానే ఈ పుస్తకాన్ని మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఎ.గాంధీ అనువాదంలో వచ్చిన ఈ పుస్తకం పెట్టుబడిదారీ వ్యవస్థ పతనాన్ని తెలియజెప్పి, దానికి ప్రత్యామ్నాయ మార్గం వైపు మళ్ళించేందుకు దోహదం చేస్తుంది. మొదటిసారి కమ్యూనిస్టు ప్రణాళికను చదివే వారికి కూడా సులభంగా అర్థం అయ్యే విధంగా ఉంది ఈ చిన్న పుస్తకం.

**- అనంతోజు మోహన్ కృష్ణ**

# పర్యావరణ స్పృహ పెంచే మన పండగలు

**సుస్థిరోత్సవం**

రచయిత : **హిమబిందు**

**పేజీలు : 64, వెల : ₹. 80/-**

ప్రతులకు :నవతెలంగాణ, ప్రజాశక్తి,

ఫోన్: 9490099378




**మ**న పండుగలు పర్యావరణ ప్రాధాన్యత పెంచేవిగా వున్నాయి. వాటిలోని మంచి సంప్రదాయాన్ని స్వీకరించాలి. మత మౌఢ్యంతో వున్న మూఢవిశ్వాసాన్ని త్యజించాలి. మానవ సేవయే మాధవ సేవగా భావించాలి. కావ్య దృష్టితో చూడాలి. "మనం జరుపుకొనే వివిధ రకాలైన పండుగల గురించి ఈ పుస్తకంలో రచయిత్రి హిమబిందు చక్కగా రాశారు. ఆమె స్వతహాగా పర్యావరణ ప్రేమిక. ఆ అంశం పైనే డాక్టరేట్ చేశారు. భిన్న సంస్కృతులు, విభిన్న మతాల నిలయం మన భారతదేశం. ఇది భిన్నత్వంలో ఏకత్వం సాధించిన సెక్యులర్ స్టేట్ - లౌకిక భారతంలోని హిందూ, ముస్లిం, క్రైస్తవ, పార్శీ పండుగల్లోని ప్రాధాన్యత, పర్యావరణ ఆవశ్యకతను అర్థవంతంగా సైంటిఫిక్ అప్రోచ్‌తో రచయిత్రి వివరించారు. ఆలోచింపజేశారు. వినాయక చవితి పండుగలో వాడే పత్రిలో గల (21 మొక్కలు) ఔషధాంశాలు. దసరా, దీపావళి, హోలీ, ఉగాది పండుగల్లోని పర్యావరణ స్పృహను అద్భుతంగా తెలియజేశారు. ముస్లింల రంజాన్, క్రైస్తవుల క్రిస్మస్ పండుగల గురించీ క్లుప్తంగా రాశారు. సకల మతాల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లే లౌకిక భారతంలోని మనిషి - మతం-మానవత-ప్రకృతి- పర్యావరణం అంశాల్ని శుభోదకంగా డా॥ హిమబిందు ఈ పుస్తకంలో అక్షరీకరించిన తీరు బహు ప్రశంసనీయం. ఆచరణీయం. అభినందనీయం.

ప్రతి ఇంట, ప్రతి గ్రంథాలయంలో ఉండవలసిన పుస్తకం.



## I am a Farmer

నేను బాధల గుమ్మిని
కష్టాలు దాచిన గాదెని
సవాళ్ళు నింపిన బానను
నేను కన్నీటి కొలకుండను
నేను చీకటి దారుల్లో నడిచే
బతుకు బండిని లాగుతున్న
ఎడ్ల మెడలో ఆగి ఆగి మ్రోగుతున్న గంటని
నేను ఒంటరిని
నేను నిత్యం భూమితో మాట్లాడే రైతుని

**2**

నేను పశువుల మధ్య పుట్టి
వాటి గిట్టల కింద నలిగి మనిషైన వాడ్ని
నేను కొట్టంలో కట్టుగొయ్యలకాడ
మేతకోసం బుద్ధిగా నిలబడ్డ పశు శిశువుని
నేను ఎద్దు అర్రుకు పచ్చివెన్న రాసి
వాటి పుండ్లను మాన్పిన వాడ్ని
నేను కుడితి గాబు లోంచి మెతుకులు దేవి
అరచేతిలో పశువులకు
అన్నం ముద్దలు పెట్టినవాడ్ని
నిత్యం భూమితో
కలలు పంచుకున్న మనిషిని
నేను విత్తనం కట్టినవాడ్ని
పెత్తనం మీకు వొదిలి పెట్టినవాడ్ని
నేను నారు పోసినవాడ్ని
నేను గింజ నేలలోంచి మొలకెత్తిన తీరును
యుగాలుగా చూస్తూ పరవశించినవాడ్ని
నేను నేలసారం
బతుకు భారమెరిగిన మనిషిని
నేలతల్లి వొడిలోనే సౌఖ్యం వెతుక్కున్నవాడ్ని
నేను వలపట దాపట లెరిగినవాడ్ని
ఈ దేశపు పరువును భుజాన నాగలిగా
ధరించి ముందుకు నడిచినవాడ్ని
నేను మంచె మీద నిలబడి
పంటను కాపాడుకొన్నవాడ్ని
పాలుపోసుకున్న జొన్న కంకుల మీద
వాలిన పిట్టలకు
నా పంటలో భాగమిచ్చినవాడ్ని
జీవకోటి మొత్తానికి హక్కులున్నాయని
తొలిగా గుర్తించిన మానవుడ్ని
ఈ భూమికి తొలి కానుపు బిడ్డని
నేను మేడిని, నేను కాడిని
నేను మొకులెయ్యటం నేర్పినవాడ్ని
మోరలెత్తిన మృగాలను తరిమేసిన వాడిని
నేను ఇరుసుని అవమానాలు తాళలేక
ఎత్తిన శిరస్సుని
నేను పుట్లకు పుట్లు ధాన్యాన్ని కలగంటూ
పొలాల వెంట పరుగులెత్తిన పంట కాలువను
నేనిప్పుడు కార్పోరేట్ పురుగులాశించిన
పచ్చని పంట భూమిని
నేను విషపు గాలుల జాడ తెలిసినవాడ్ని
నేను మానవ ప్రవృత్తి వైపరీత్యాలకు
వరదలో కొట్టుకుపోయిన ధాన్యపు రాశిని
నేను కొడవళ్ళు, గొడ్డళ్ళు వాడటం తెలిసినవాడ్ని
మీరు ఎండి కంచాల్లోనో, బంగారు పళ్లెరాలలోనో
ముద్ద వెనక ముద్ద మింగేటప్పుడు
గుర్తుకు రావాల్సిన వాడిని
నేను రేపటిని ఈనాడే
సాగు చేసేందుకు అడుగేస్తున్నవాడ్ని

**- సీతారాం**

## 'e' పేజీకి మీరూ రాయవచ్చు!

**మీరు** చదివిన మంచి పుస్తకం – ఆ పుస్తక పబ్లిషర్ – పేజీలు – ప్రైస్ (వెల), లభించు చోటు తెలుపుతూ రాయండి. కాంపిటేటివ్ బుక్స్ వివరాలు రాయండి. అలాగే రాబోయే తరం రచయితలకు, కవులకు, విమర్శకులకు – పెద్దలకు, పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు, వివిధ వ్యాధులతో బాధపడే రోగులకు, కొత్త దంపతులకు, ఇలా పలు వర్గాలు గల ప్రజలకు ఏయే పుస్తకాలు (మంచివి – తప్పనిసరిగా చదవాల్సినవి క్లుప్తంగా 'e' పేజీకి వివరాలు తెలుపుతూ రాయండి. వ్యాసంతో పాటు మీ ఫోటో – చిరునామా – వాట్సప్ నెంబర్ (ఫోన్) తెలపండి.

**మా చిరునామా :** 'e' పేజీ – కిటికి, నవతెలంగాణ పబ్లిషింగ్‌హౌస్
ఎమ్.హెచ్. భవన్, ప్లాట్ నెం. 21/1, ఇండస్ట్రియల్ ఏరియా
అజామాబాద్, హైదరాబాద్–500020.

ఫోన్ : ............................ ............................
వాట్సప్ : ............................ ............................
**e.mail** : ............................ ............................




# "అందరి నోట - అన్నమయ్య పాట"

సంకలనం : **శ్రీమతి నంది వెలుగు హేమ ముక్తేశ్వరరావు**

**పేజీలు : 202 ; వెల : ₹. 200/-**

ప్రతులకు : **శ్రీమతి నంది వెలుగు హేమ ముక్తేశ్వరరావు**
లైన్ నెం. 5, సీలం రెసిడెన్సీ, జవహర్‌నగర్,
ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ దగ్గర,
హైదరాబాద్-20. సెల్ : 900252662

**అ**న్నమయ్య గొప్ప సంకీర్తనాచార్యుడు. శ్రీ వైష్ణవ సాంప్రదాయవాది, శ్రీ వేంకటేశ్వరుని కీర్తిస్తూ పాతిక వేలకు పైగా కీర్తనలు రాశారని ప్రతీతి.

కుల మతాల్ని, 1400 సం॥ ప్రాంతంలోనే అన్నమయ్య తీవ్రంగా వ్యతిరేకించాడు. అలాగే స్త్రీలకు వేదాధ్యయనం కల్పింపచేశాడు. అలాగే బ్రాహ్మణ సాంప్రదాయ మనువాదాన్ని ఆయన ఆ కాలంలో నిరసించడం చాలా గొప్ప విషయం. అన్నమయ్య 9-5-1408 సం॥ పుట్టి, 23 ఫిబ్రవరి 1503లో కాలం చేశారు. రక్తిలోంచి భక్తిలోకి అన్నమయ్య జీవితం పయనం అయింది. సంకీర్తనలతో శ్రీహరిని చివరిదాకా సేవించి ముక్తినొందాడు అన్నమయ్య.

కులమతాలు లేని లక్షల సంవత్సరాల మానవ జీవన పరిణామ క్రమాన్ని పాటలో పలికించాడు అన్నమయ్య. ఒక గొప్ప ఫిలాసఫర్‌గా అన్నమయ్య అగుపిస్తారు.

"అన్య భాషల్లోకి అనువదించడానికి సాధ్యం కానిదే గొప్ప కవిత" అంటాడు బేకన్.... అన్నమయ్య సంకీర్తనలన్నీ ఆ కోవకు చెందినవే. రాజును, రాజ్యాధికారాన్ని ధిక్కరించిన తిరుగుబాటు స్వరం అన్నమయ్య సంకీర్తనా స్వరం. వేమనకు 200 సం॥ క్రితమే అన్నమయ్య అభ్యుదయం - ప్రగతిశీలత కోరాడు. అదీ పాట ద్వారా విశ్వవ్యాప్తం చేశాడు.

రామకృష్ణ మఠంలో దాదాపు దశాబ్ద కాలంకు పైగా మహిళలకు అన్నమయ్య సంకీర్తనలు నేర్పి, గానం చేసిన విదుషీమణి హేమగారు. దాదాపు 200 సంకీర్తనలకు - రాగం - ఆ పాటలను బాగా ప్రాచుర్యం తెచ్చి - రాగ ప్రస్థానం చేసిన వారి పేర్ల ఇవ్వడం బాగుంది.

మనిషి జన్మము - చావు - నిజము - చావు పుట్టుకలకి మధ్య జీవిత ప్రయాణం ఒక నాటకము - ఎదుట విశాల ప్రపంచం ఉంది. చివరికి కైవల్యం (మోక్షం) చెందుతాడు మానవుడు అంటూ చక్కని పాటలో అన్నమయ్య ఇలా అంటాడు.

**"నానాటి బతుకు నాటకము / కానకకన్నది కైవల్యము**

**పుట్టుటయు నిజము పోవుటయు నిజము / నట్టనడిమి పని నాటకము /**

**యెట్ట నెదుట కలదీ ప్రపంచము / కట్ట కడపటిది కైవల్యము"**

**అంటూ** గొప్ప తాత్త్వికతను ప్రకటించాడు. ఇది రేవతి రాగంలో ఆలపించాలి. ప్రాచుర్యము రాగ ప్రస్థానం చేసింది శ్రీ జి. నాగేశ్వర్‌నాయుడు. వేల సంకీర్తనలు రాశాను. వాటిని భండారాన దాచుకో - ఒక్కో సంకీర్తన చాలా మమ్ము రక్షించేది అంటాడు అన్నమయ్య. **"దాచుకో నీ పాదాలకు తగనే జేసిన పూజలివి / పూచి నీ కీరితి రూప పుష్పములివి. అయ్యా! వొక్క సంకీర్తనే చాలు వొద్దికై మమ్ము రక్షించగ / తక్కినవి భండారాన దాచి వుండనీ"** అంటూ అరభి రాగంలో బాలకృష్ణ ప్రసాద్ స్వరపరచిన కీర్తన ఇది...

రాజు బంటు నిద్ర ఒక్కటే... బ్రాహ్మణుడు.. చండాలుడు ఉండేది ఒక్కటే... భూమి ఏనుగు మీద కుక్క మీద కాయు ఎండ ఒక్కటే అంటూ... **"తందనానా... అహి తందనాన.. పురె... తందనానా.. భళా తందనానా... బ్రహ్మమొకటే... పరబ్రహ్మమొక్కటే... నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటే... అండనే బంటు నిద్ర అదియు ఒక్కటే... మెండైన బ్రాహ్మణుని మెట్టుభూమి యొకటే.. చండాలుడుండేటి సరిభూమి యొకటే"** అంటూ బేళిరాగంలో ఈ పాటను మల్లిక్ స్వరపరిచారు. 200 పాటలు - రాగాలతో అందించిన హేమ గారి ప్రయత్నం అభినందనీయం.

30% డిస్కౌంట్ కావాలా?

నవతెలంగాణ పుస్తక మిత్రలో చేరండి!
సంవత్సరానికి ఐదు వేలకి పైగా లాభం పొందండి!
వివరాలకు ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి!
ఫోన్ : 9490099373/378

అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకోండి..



Fb Page : navatelanganapublishinghouse
website : www.navatelanganabooks.com

# ప్రపంచ నాయకుడు "పెరియార్ రామసామి"




రచన : **మంజై వసంతన్**

తెలుగు సేత : **ఇసనాక మురళీధర్**

**పేజీలు : 292 ; వెల : ₹. 190/-**

ప్రతులకు : **ఫౌండేషన్ ఫర్ రేషనల్ థింకింగ్**

ప్లాట్ నెం. 100, రోడ్ నెం. 7 సి, జూబ్లీ హిల్స్,

హైదరాబాద్-33. సెల్ : 8008045231

ఆసియా ఖండంలో బుద్ధుడు తొలి సాంఘిక సంస్కర్త. ఆయన కుల వివక్షను, దేవుడ్ని సంతృప్తి పరచడానికి ఇచ్చే జంతు బలులను వ్యతిరేకించాడు. మూఢనమ్మకాలను, గుడ్డిగా ఆచారాలను పాటించడాన్ని వ్యతిరేకించాడు. బౌద్ధాన్ని శంకరాచార్యులు వెళ్ళగొట్టాడు. 2500 సంవత్సరాల క్రితం దేశంలో ప్రముఖంగా వున్నది బుద్ధిజం.

4వ తరగతి మాత్రమే చదివిన పెరియార్ ఎన్నో సంస్కరణలు – విప్లవాత్మక మార్పులు తమిళనాట తీసుకొచ్చారు. ఈ రోజు తమిళనాడులో వెనుకబడిన తరగతులకు విద్యా సంస్థల్లో 69% రిజర్వేషన్ వుంది అంటే దానికి పెరియార్ కృషేకారణం.

**"కమ్యూనిజం ఆఖరి లక్ష్యం ప్రపంచాన్నంతా ఒక కుటుంబంగా మార్చడం" – ఈ ప్రపంచంలో బ్రతికే ప్రజలంతా అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ళు – ఆస్తులు – వినోదాలు అన్నీ ప్రపంచంలో అందరి ప్రజలవే. ఆ ఆస్తిలో ఈ ప్రపంచంలో బ్రతికే ప్రతి ఒక్కరికీ వాటా వుంటుంది"** అని 1933 నాటికే పెరియార్ చెప్పాడు. పెరియర్ చెప్పిన "సమత్వపురం" కాలనీలు నేడూ ఏర్పాటుకు ప్రేరణకుడు – కారకుడు ఆయన. ఈ సమత్వ పురంలో కాలనీలో దేవాలయాలు కట్టరాదు. పూజలు ఇంటి నాల్గుగోడల్లోనే చేసుకోవాలి. కాలనీలో అన్ని కులాలు – ఒకచోట – ప్రక్క ప్రక్కగా నివసిస్తారు. ఈ కాలనీలు కరుణానిధి ఏర్పాటు చేశాడు. ఈ కాలనీలు 1997 నుండి కట్టడం మొదలైంది. బాల్య వివాహాల నిషేధం – ఆలయాల్లో నిమ్నకులాలు ప్రవేశం – ఆత్మ గౌరవ ఉద్యమాలు పెరియార్ చేశాడు. 1947 ఆగస్టు 15 శోక దినంగా చూడమన్నాడు. శ్రీలంకలోని తమిళులకు రక్షణ కావాలన్నాడు. హిందీ బలవంతంగా రాజాజీ రుద్దడాన్ని తీవ్రంగా పెరియార్ వ్యతిరేకించాడు. 1970లో యునెస్కో పెరియార్‌ను "దక్షిణాసియా సోక్రటీస్" అంటూ సన్మానించింది. పెరియార్ హేతువాద ప్రచారం కమ్యూనిస్టులు భారతదేశంలో విస్తరించడానికి ఉపకరించింది" అని ఎం.ఆర్. వెంకట్రామన్ "తీక్కదీర్" పత్రికలో రాశారు. 1952 ఎన్నికల్లో కమ్యూనిస్టు అభ్యర్థులకు పెరియార్ మద్దతు ఇచ్చాడు. నెహ్రూ కమ్యూనిస్టులపై జరిపిన క్రూర నిర్బంధ కాండను పెరియార్ ఖండించాడు. తీవ్రంగా వ్యతిరేకించాడు. జ్యోతిష్యంపై పెరియార్ గొప్ప పరిశోధనలే చేసి వ్యతిరేకించాడు. విడాకుల్ని ఆహ్వానించాడు. రష్యా, జర్మనీ, లండన్, ఇంగ్లండ్, మలేషియా, యూరప్ దేశాలు పర్యటించాడు. 1924లో తమిళనాట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులైన నాటి నుండి ద్రవిడ కజగం ఆ తరువాత డి.ఎం.కె. పార్టీ – దానితో విభేదాలు, అన్నాదురై, గాంధీ లాంటి వారితో విభేదాలు – స్త్రీల హక్కుల కోసం – సామాజిక న్యాయం కోసం పోరాటం లాంటి అంశాలతో 40 అధ్యాయాలున్న ఈ పుస్తకం సామాజిక కార్యకర్తలకు చక్కని కరదీపిక.

## 'తెలుగు హిందీ జాతీయోద్యమ గీతాలు'




రచయిత : **డా॥ ఏనుగు నరసింహారెడ్డి**

**వెల : ₹. 275/-**

ప్రతులకు : **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్,**

ఫోన్: 9490099378

ఈ పుస్తకాన్ని బొంగునూరి బాల్‌రెడ్డికి అంకితం చేశారు రచయిత. ఆచార్య మృణాళిని 'తులనాత్మకత ఇప్పటి అవసరం' అంటూ ఎంతో విలువైన ముందుమాట రాశారు. జాతీయోద్యమ సాహిత్యంపై డా॥ మద్దూరి సుబ్బారెడ్డి మొదలుకొని ఎందరో పరిశోధనలు చేశారు. ఈ పుస్తకంలో నరసింహారెడ్డి హిందీ కవితలకు తెలుగు అనువాదాలు చేసి అనుబంధంలో చేర్చారు. హిందీ గీతాల్ని తెలుగులో రాయడం వల్ల పఠనీయతకు భాషపై మక్కువ పెంచేలా వుంది. 4వ విభాగంలో తెలుగులో జాతీయోద్యమ గీతాలు (పేజీలో 81) ఎంతో స్ఫూర్తిదాయకంగా దేశభక్తి పూరితంగా ఉంది. 1907లో చిలకమర్తి లక్ష్మీ నరసింహం 'భరత ఖండంబు చక్కని పాడి ఆవు'తో ప్రారంభమై, వేములపల్లి శ్రీకృష్ణ గీతం 'చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా, గతమెంతో ఘనకీర్తి కలవాడా' (పేజి. 137) దాకా ఎందరో కవులు రాసిన గీతాలు సందర్భోచితంగా ప్రేరణాత్మకంగా తెలియజేశారు నరసింహారెడ్డి. స్వాతంత్ర్య ఉద్యమమైనా, మరే ప్రజా ఉద్యమాలైనా మందకొడిగా వున్నప్పుడు దాన్ని ప్రాణంతోనైనా కాపాడిన కవులే మహాకవులు మహా రచయితలు. హిందీలో ప్రముఖమైన గేయాల్ని ఎన్నో పరిశీలించడం చేత ఈ సిద్ధాంత వ్యాసానికి పరిపుష్టి కలిగింది.




ప్రసంగిస్తున్న ఆనందాచారి, నాగభూషణం, యాకూబ్

# హలాలకు కలాల మద్దతు

రైతుల పాలిట మృత్యు ఘంటలు మోగిస్తున్న వ్యవసాయ చట్టాలను రచయితలు, కవులుగా మనం స్పందించాలని తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు గాజోజు నాగభూషణం అన్నారు. హైదరాబాద్‌లో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 20-12-2020 ఉదయం 10 గంటలకు భావస్వారూప్యం గల 20 సాహితి సంఘాల ఆధ్వర్యంలో హలాలకు మద్దతుగా నిర్వహించిన కవిసమ్మేళనంలో తెరసం అధ్యక్షులు నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ విద్యా,వైద్యం ప్రైవేటీకరణ అయింది కానీ నేడు ఈ చట్టాలతో వ్యవసాయం కూడా ప్రైవేటీకరణ అవుతుందని అన్నారు. దేశానికి ప్రథమపౌరుడు రైతే అని శంకరం అన్నారు. తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి మాట్లాడుతూ సాధారణంగా రైతు ఇప్పటివరకు అర్థించే పరిస్థితిలో ఉన్నారు. కానీ మన కళ్లముందు ఇలాంటి ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్న రైతన్నలు గర్జిస్తూ చేస్తున్న గొప్ప ఉద్యమం అని అన్నారు. భగత్ సింగ్ వారసత్వంగా సాగుతున్న ఈ ఉద్యమం కేవలం రైతుదే కాదు . యావత్ దేశానిది. అని అలాంటి హలాలకు మనం కలం దన్ను ఇద్దాం అని అన్నారు. అరసం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు సుదర్శన్ మాట్లాడుతూ కార్పొరేట్ అనుకూలంగా ఉన్న కేంద్రం రైతుల ప్రాణాలు పోతున్న చూడటం లేదన్నారు. ప్రజా వాగ్గేయకారులు గద్దర్ మాట్లాడుతూ రైతులకు మద్దతుగా సంఘటితమైన సంఘాలు ఐక్యంగా కార్యచరణ ఉంటే బాగుంటుందన్నారు. ప్రముఖ కాలమిస్ట్ సజయ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి ఒకరికి వ్యవసాయంతో సంబంధం ఉంది. ఒకప్పుడు వరి చెట్లు అంటే నవ్వే వారు. కానీ ఈ చట్టాలను చూస్తే అదే పరిస్థితి వస్తుంది. రైతు అంటే కేవలం మగవారే కాదు.. మహిళలున్నారు. హర్యాలి ముస్లిం రచయితల వేదిక అధ్యక్షులు స్కైబాబ మాట్లాడుతూ గత సంవత్సరం షాహీన్ బాగ్ ఉద్యమం నడిచింది. ఇప్పుడు రైతు ఉద్యమం నడుస్తోందని తెలిపారు. రాజ్యం క్రమంగా ఒక్కొక్క రంగాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోంది. ఆ ప్రమాదాన్ని మనమందరం ప్రతిఘటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కవి యాకూబ్, పసునూరి రవిందర్,కొండి మల్లారెడ్డి, అనంతోజు మోహన్ కృష్ణ, కూకట్ల తిరుపతి, తంగిరాల చక్రవర్తి, సలీమా, వనపట్ల సుబ్బయ్య, గజవెల్లి, చమన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రచయితల వేదిక, సింగిడి రచయితల సంఘం, తెలంగాణ రచయితల సంఘం, తెలంగాణ సాహితి, కవిసంగమం, హర్యాలి ముస్లిం రచయితల వేదిక, అభ్యుదయ రచయితల సంఘం, ప్రజాస్వామిక రచయిత్రుల సంఘం, బహుజనం సాంస్కృతిక వేదిక, పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక, ఉనికి సామాజిక సాంస్కృతిక వేదిక, తెలంగాణ చైతన్య సాహితి, బహుజన సాహిత్య కచ్చీరు, బహుజన రచయితల వేదిక, తెలంగాణ సామాజిక రచయితల సంఘం, నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక, జంబూ సాహితి, బహుజని సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పద్మవిభూషణ్ డా॥ ఎ.ఎస్. రావుగారికి అంకితంగా దాదాపు 350కి పైగా కవితలతో ట్రేడ్ యూనియన్ నేతయైన జి. యాదగిరిరావు ఈ సంపుటిని వెలువరించారు. ప్రముఖ పాత్రికేయులు పురాణం శ్రీనివాసశాస్త్రి చక్కటి ముందుమాట రాశారు. స్వాతంత్రత, ప్రగతిశీలత, స్వేచ్ఛాకాంక్ష, ప్రశ్నించే తత్వం వీరి కవితల్లో మెండుగా వుంది.

**"రాఫెల్ ఛత్రం – దోపిడీ దిట్టం**
**కరోనా తిష్ట – కార్పొరేట్లకు పట్టం**
**పాలన ముదనష్టం – జనులకు కష్టం"**

అంటూ సమకాలీన అంశాలను కవిత్వీకరించారు.




**భారతీయత**

స్వీయ కవితల సంకలనం

రచన : **జి. యాదగిరిరావు**

పేజీలు : 216, వెల : ₹. 100/-

ప్రతులకు :1-7-83/1/1, సిఐటియు ఆఫీస్, కార్మిక నగర్, ఇసిఐఎల్ (పోస్ట్), హైదరాబాద్-62

సెల్ : 9490098660, 9491030112

## కొత్త పుస్తకాలు ...

## New Arrivals ...




### కాశ్మీర్

**ఆగ్రహ కారణాలు**

రచన: **గౌహర్ గిలానీ**

పేజీలు : 296, వెల : ₹. 250/-

ప్రతులకు : మలుపు బుక్స్, 3-6-677/2, ప్లాట్ నెం. 302, ఎం.ఎస్.కె. టవర్స్, స్ట్రీట్ నెం. 11, హిమాయత్‌నగర్, హైదరాబాద్-29, ఫోన్ : 27678411




### నువద్ది

రచయిత : **మధుకర్ వైద్యుల**

పేజీలు : 112, వెల : ₹. 100/-

ప్రతులకు : కాకతి పబ్లికేషన్స్, ప్లాట్ నెం. 151, రోడ్ నెం. 16, భవానీ నగర్, మన్సూరాబాద్, ఎల్.బి. నగర్, హైదరాబాద్-68 ఫోన్ : 8096677409




### రష్యన్ క్లాసిక్స్

సంపాదకులు : **కూనపరాజు కుమార్**

పేజీలు : 261, వెల : ₹. 225/-

ప్రతులకు : ఆన్వీక్షికి పబ్లిషర్స్ ప్రై.లి. అజ్రా హౌస్, 59/సి/డి, ఎం.ఎల్.ఎ. కాలనీ, బంజారాహిల్స్ హైదరాబాద్, సెల్ : 9849888773




### కన్నతల్లి (నవల)

రచన : **ఆచార్య కొలకలూరి ఇనాక్**

పేజీలు : 155, వెల : ₹. 150/-

ప్రతులకు : జ్యోతి గ్రంథమాల, 4-282,ఎస్.ఎస్.నగర్, మీర్‌పేట, హైదరాబాద్-97, సెల్ : 9440243433




### యారాడకొండ (నవల)

రచన : **ఉణుదుర్తి సుధాకర్**

పేజీలు : 202, వెల : ₹. 225/-

ప్రతులకు : ఆన్వీక్షికి పబ్లిషర్స్ ప్రై.లి. అజ్రా హౌస్, 59/సి/డి, ఎం.ఎల్.ఎ. కాలనీ, బంజారాహిల్స్ సెల్ : 9705972222




### నేర్చుకొంటూ నేర్పుతూ

రచన : **సీవీకే**

పేజీలు : 120, వెల : ₹. 70/-

ప్రతులకు : సి.వి. కృష్ణయ్య విద్యా పరిశోధనా విభాగం జనవిజ్ఞాన వేదిక, విజయవాడ-2 సెల్ : 9490300478




### రెబెల్ (నవల)

రచన : హెచ్చార్కె

పేజీలు : 255, వెల : ₹. 150/-

ప్రతులకు : అనల్ప బుక్ కంపెనీ, సికింద్రాబాద్-500094 సెల్ : 7093800678




### వైరాయణం

రచయిత : **మువ్వా శ్రీనివాసరావు**

పేజీలు :142 వెల : ₹. 100/-

ప్రతులకు : అన్ని ముఖ్య పుస్తకాల కేంద్రాల్లో సెల్ : 9948099900

## Book - Post

From :

**Navatelangana Publishing House**

M.H. Bhavan, 21/1, Azamabad,

Near RTC Kalyana Mantapam

Hyderabad-20

To :

.....................................

.....................................

.....................................

.....................................